౫.) కొందరికి ఏ పని చేయాలి అన్నా ముందుగానే భయము అన్నది ఎందుకు వచ్చును?

మనమందరము ఒక్కొక్క కాలక్రమదారులలో జీవించుటలోనే ఒక్కొక్క పాత్రపోషణలకు తగ్గట్టుగా ప్రవర్తన నియమావళి అంతేకాకుండా అదే కాలక్రమ కోణపుతీగల అల్లికల వివరణలలోనే అనేకరక పనిక్రమములు పుట్టించెను ఆ పనిక్రమల పుట్టుకకు కారణమైన ప్రాకృతికమండలము. కాబట్టి ఆ మండలము కాలగర్భంలోనే నిల్వరింపబడి ఒక్కొక్క కాలక్రమ నిర్వహణ పరనడుమున ఒక్కొక్క పనిక్రమ వివరణలో మనల్ని కదిలించి జీవింపచేయుటలో అనుభవము వెలుబడి ఆ అనుభవములను బాహ్యానికి వెలికితీసాము. ఇప్పుడు అనగా ప్రస్తుతములో ప్రతిఒక్కరికి అన్ని పనిక్రమములు చేతనవును అని అనుటలో కొందరు కొన్ని పనిక్రమ లోతుల్లో ఏర్పడబడిన స్థిరస్థితి నడక కాని కొందరు పనిక్రమముల పరనడుమున ఏకాగ్రతను,శ్రద్ధను శ్రద్ధతో పాటు పటుత్వమును అలవరిచి కదిలించి జీవింపచేయుటలోనే ఆ పనిక్రమములో కొంచెంకొంచెంగా స్థిరస్థితిగా నిలద్రొక్కుకొనుచు రావలె. కాని ఆలోపే వాళ్ళు తమకే పనిక్రమ నడక వచ్చునని తోటి అనుభవజ్ఞుల పట్ల అటుఇటుగా వ్యవహరించడం తమకు వచ్చునన్న విధానములో ఆగిపోవుటలో బద్ధకము అలబడుతు రావడం దానితో ఏకాగ్రత, శ్రద్ధ, పటుత్వం తగ్గుతు రావుటలో ఆ పనిక్రమ నడకను అటుఇటుగా వంకరముగా మలుచుకోవడము ఆ వంకర నిర్వహణలలో పనిచేయుటలో ఆ పని సరిగ్గా సాగకపోవడము, అలా ఎన్నిసార్లు చేసిన ఆ పని నిర్వహణ నడక అలాగే అనగా వంకరముగానే సాగడము అప్పుడు ఆ పనిక్రమ నడకను వంకరముగా మలుచుకున్నామని ఆ వంకర నడకను సరిచేస్తే వంకర నడకతో కూడుకోబడిన పొర అలబడి ఆ పొర కప్పబడి యుండుట ద్వార ఆ పనిని వంకరముగా మలుచుకొన్నామని తెలియకుండా పోవడము అదియే అలవాటుపూర్వకంగా మారడము ఆ తరువాత తమ పనిక్రమము పైననే తాము నమ్మకాన్ని కోల్పోవడముతో ఆ పని చేయవలెనన్నా ఆ జీవప్రమాణికములు కదిలే విధానము భయము అనే పొర కప్పబడును. కాబట్టి అటువంటి వాళ్ళకు ముందు ఏ పని చేయవలెనన్నా భయము అన్నది ముందు అలబడుతకు కారణం. కాబట్టి వాళ్ళు వాళ్ళ అనుభవాల్ని గుర్తు ఎరిగి సరిగ్గా సరిమలిస్తేనే ఆ భయము అనే పొర కొంచెంకొంచెంగా తొలుగుతు వాళ్ళ పనిక్రమ అనుభవముపైన వాళ్ళకే నమ్మకము కల్గుతు వచ్చును.